క్లుప్తంగా

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్: మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ ఆధ్వర్యంలో ఉన్నతి కార్య క్రమంలో భాగంగా ఖేడ్‌లోని ఐకేపీ కార్యాలయంలో గురువారం మహిళలకు కుట్టు మిషన్ శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సౌకర్యార్థం కుట్టుశిక్షణ ఏర్పాటు చేయడం ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాల్‌మిల్‌ను పరిశీలించి త్వరలో ప్రారంభించేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మహిళా ఉత్పత్తులకు సంబంధించి విక్రయశాల నిర్మాణానికి ఎంపీ నిధులు వెచ్చించేలా కృషి చేస్తానని హామీనిచ్చారు. సమావేశంలో బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ చౌహాన్, జెడ్పీటీసీ లక్ష్మీబాయి, మాజీ ఎంపీటీసీ పండరిరెడ్డి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కొమురయ్య, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి, ఏపీఎంలు టిక్యానాయక్, వంశీ, సాయిలు, అనంతయ్య, శేఖర్ పాల్గొన్నారు.

గురుకులంలో మాక్ అసెంబ్లీ



మాక్ అసెంబ్లీ నిర్వహిస్తున్న విద్యార్థులు

నారాయణఖేడ్: పట్టణంలోని మైనార్టీ గురుకులంలో గురువారం మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఈ సందర్భంగా టెన్త్, ఇంటర్ విద్యార్థులు సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, శాసనసభ స్పీకర్ తదితర పాత్రలను పోషించారు. అనంతరం ప్రిన్సిపాల్ ఖాదర్ అసెంబ్లీ నిర్వహణ తదితరాల అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

100శాతం ఉత్తీర్ణత సాధించాలి



మాట్లాడుతున్న ఎంఈఓ అంజయ్య

సంగారెడ్డి: విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఉమ్మడి పుల్కల్ మండల విద్యాధికారి అంజయ్య అన్నారు. పుల్కల్, చౌటకూర్ మండలాల ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు జెడ్పీ ఉన్నత పాఠశాల శివంపేటలో గురువారం కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధన మెరుగు కోసం కాంప్లెక్స్ సమావేశాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. బెస్ట్ ప్రాక్టీస్ పాఠశాలల పనితీరును సమీక్షించినట్లు వివరించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, సంగప్ప, ఉపాధ్యాయులు సీఆర్పీ వినయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

కంది(సంగారెడ్డి): మండల పరిధిలోని చేర్యాల ఉన్నత పాఠశాలలో టీపీటీయఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు అందక ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వంలోనైనా వేతనాలు సకాలంలో అందుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. సర్వశిక్ష ఉద్యోగులు, కేజీబీవీ ఉపాధ్యాయులకు గత నెల వేతనాలు నేటికీ రాలేదన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరాజయ్య, కంది మండల అధ్యక్ష, కార్యదర్శులు జనార్ధన్, సిద్దేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ఝరాసంగం(జహీరాబాద్): వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటించాలని ఎస్‌ఐ రాజేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామ శివారులోని మల్లన్నగుట్టు చౌరస్తాలో సిబ్బందితో కలిసి గురువారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించిన గుర్తింపు పత్రాలు లేకపోవడంతో జరిమానాలు విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే వ్యక్తి తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని పేర్కొన్నారు. పెండింగ్ చలాన్‌లు ఉంటే చెల్లించుకోవాలని సూచించారు.

‘ప్రజాపాలన’కు దరఖాస్తుల వెల్లువ

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం జిల్లావ్యాప్తంగా ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా అర్హులైనవారి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు, అధికారులు సూచించారు.



మనూరు: బెల్లాపూర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



పటాన్‌చెరు: దరఖాస్తులను స్వీకరిస్తున్న అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి



రామచంద్రాపురం: మాట్లాడుతున్న తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య



సదాశివపేటలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు



కంది(సంగారెడ్డి): దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంపీఓ మహేందర్‌రెడ్డి, అధికారులు



జిన్నారం: దరఖాస్తులను స్వీకరిస్తున్న బొల్లారం మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి



మునిపల్లి: ఖమ్మంపల్లిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న జెడ్పీటీసీ మీనాక్షి



జిన్నారం: దరఖాస్తులను స్వీకరిస్తున్న పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్‌గౌడ్

అన్నపూర్ణకు సావిత్రిబాయి పూలే పురస్కారం



పురస్కారం అందుకుంటున్న అన్నపూర్ణ

జహీరాబాద్: సామాజిక సేవలందిస్తున్నందుకుగాను జహీరాబాద్‌లోని మైత్రి మహిళా డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షురాలు జెంజిరాల అన్నపూర్ణకు సావిత్రిబాయి పూలే పురస్కారం వరించింది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతిలో ఈ అవార్డును ప్రకటించారు. ఈ సందర్భంగా 2024 ఉత్సవాల కమిటీ చైర్‌పర్సన్ మణిమంజరి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి సీతక్క, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ హాజరై అవార్డులను పొందిన వారిని అభినందించారు. ఉత్సవాల కమిటీ చైర్‌పర్సన్ మణిమంజరి చేతుల మీదుగా అన్నపూర్ణ సావిత్రిబాయి పూలే పురస్కారాన్ని అందుకున్నారు.

విరాళం అందజేత

నారాయణఖేడ్: పట్టణంలోని రామ మందిరంలో పలు నిర్మాణాలకుగా పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర షాపింగ్‌మాల్ యజమాని జహీరాబాద్‌కు చెందిన నీల వెంకటేశం శోభారాణి దంపతులు విరాళంగా రూ.లక్ష విలువజేసే తాండూరు బండలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ బాధ్యులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేయాలని కోరారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తాం



డ్రైనేజీని పరిశీలిస్తున్న కార్పొరేటర్ పుష్ప

రామచంద్రాపురం(పటాన్‌చెరు): డివిజన్ పరిధిలోని కాలనీలలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని కార్పొరేటర్ పుష్ప అన్నారు. వాసవినగర్ కాలనీలో గురువారం బస్తీ దర్శన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని సమస్యను పరిష్కరించాలని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా నూతన పైప్‌లైన్ వేయించేవిధంగా అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు.

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

హత్నూర/జహీరాబాద్: (సంగారెడ్డి): గురుకులాల్లో 2024 విద్యా సంవత్సరానికి సంబంధించి ఐదో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ ప్రక్రియ జనవరి 6వ తేదీతో ముగుస్తుందని హత్నూర తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2024 విద్యా సంవత్సరంలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. జనవరి 6లోగా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించాలని సూచించారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఉంటుందని తెలిపారు. వివరాలకు సొసైటీ వెబ్‌సైట్ ftwfurukuam.teanfana.gov.inలో చూడాలని సూచించారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

సదాశివపేట రూరల్ (సంగారెడ్డి): చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మద్దికుంట గ్రామంలో చోటుచేసుకుంది. సీఐ నవీన్ తెలిపిన వివరాల ప్రకారం.. మద్దికుంట గ్రామానికి చెందిన మహేశ్‌గౌడ్(29)పై అదే గ్రామానికి చెందిన ఓ యువతి కుటుంబ సభ్యులు ఈ నెల 1వ తేదీన దాడి చేశారు. దీంతో వెంటనే కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించడంతో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఆగ్రహించిన యువకుడి కుటుంబ సభ్యులు, బంధువులు యువతి ఇంటి ముందు ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని దాడి చేసిన వారిని అదుపులోకి తీసుకున్నారు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

నాణ్యమైన విద్య అందించండి

నారాయణఖేడ్: సమానత్వ సాధనే సావిత్రిబాయి పూలే ఆశయమని, ఆమె ఆశయం నెరవేర్చేందుకు అందరికీ నాణ్యమైన విద్య అందించాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిమేల మాణిక్ తెలిపారు. నారాయణఖేడ్‌లోని ప్రభుత్వ కళాశాల హాస్టల్‌లో గురువారం సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి సతీష్, నాయకులు పవన్, రాజ్‌కుమార్, సంజీవ్, ప్రశాంతి, సంతోష్ పాల్గొన్నారు.

పరామర్శ

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల మండల పరిధిలోని రాంరెడ్డిబావి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కిరణ్‌కుమార్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జీ కాటా శ్రీనివాస్‌గౌడ్ కిరణ్‌కుమార్‌రెడ్డిని గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితుడి కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని హామీనిచ్చారు.



బాధితుడు కిరణ్‌కుమార్‌రెడ్డిని పరామర్శిస్తున్న కాటా శ్రీనివాస్‌గౌడ్

ఇస్లాంపూర్‌లో గడ్డివాము దగ్ధం

తూప్రాన్: ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం అయిన ఘటన మండలంలోని ఇస్లాంపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కుమ్మరి నర్సింలుకు చెందిన గడ్డివాము గురువారం దగ్ధం అయింది. సుమారు రూ.30 వేల విలువైన గడ్డి కాలి బూడిదైందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరాడు.

బాబోయ్... భౌభౌ

జహీరాబాద్ మున్సిపాలిటీలో వీధికుక్కల బెడద రోజురోజుకు అధికమవుతోంది. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. గుంపులుగా సంచరిస్తూ దాడులు చేస్తున్నాయని అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి వీధికుక్కల బెడదను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.
- జహీరాబాద్ టౌన్





విజేతగా నిలిచిన జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

క్రీడలతో మానసికోల్లాసం

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: మానసికోల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఎమ్మెల్యే సౌజన్యంతో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన నిరంజన్ జట్టుకు ట్రోఫీని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 16 ఏళ్లుగా ప్రతి ఏడాది క్రికెట్ పోటీలు నిర్వహించడం సంతోషకరమన్నారు. రూ.7.50 కోట్లతో మైత్రి మైదానాన్ని ఆధునికరించామని తెలిపారు. క్రీడాకారులను ప్రతిఒక్కరూ ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కుమార్‌యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అఫ్జల్, శ్రీధర్‌చారి, హన్మంత్‌రెడ్డి, పృథ్వీరాజ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

పద్మశాలీలు ఐకమత్యంతో మెలగాలి

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట(సంగారెడ్డి): పద్మశాలీలు ఐకమత్యంతో మెలగాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని చేనేత సహకార సంఘం భవనంలో గురువారం పట్టణ పద్మశాలి సేవా సంఘం, చేనేత సహకార సంఘం అధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ చింతా గోపాల్, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు మునిపల్లి విశ్వనాథం, కార్యదర్శులు ప్రభాకర్, వెంకటేశం, ఆదర్శ్, చేనేత సహకారం సంఘం పట్టణ అధ్యక్షుడు ఆనంద్, దైవ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, సలహాదారులు, పట్టణ కమిటీ సభ్యులు మల్లేశం, అంబయ్య, గణేశం, విశ్వనాథం, నర్సింహులు, మనోహర్, నర్సింహులు, రవికుమార్, రామకృష్ణ, ఆంజనేయులు, మాణయ్య, శేఖర్‌బాస, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

నూతన కలెక్టర్‌కు శుభాకాంక్షలు



కలెక్టర్ క్రాంతికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీఎన్జీఓ నాయకులు



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ సభ్యులు

సంగారెడ్డి: నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వల్లూరు క్రాంతిని టీఎన్‌జీఓ జిల్లా కార్యవర్గ సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు జావీద్ అలీ, కార్యదర్శి రవి, అసోసియేట్ జిల్లా అధ్యక్షులు కసిని శ్రీకాంత్, వెంకట్‌రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, టీఎన్జీవో రాష్ట్ర నాయకులు నిర్మల, రాజకుమారి, నేతి శ్రీనివాస్, జిల్లా నాయకులు భాస్కర్, వరకల విజయ్‌కుమార్, సుధామణి, షకీల్, కృష్ణ, సుభాష్, శ్రీకాంత్‌గౌడ్, శ్రీనివాస్, రవికృష్ణ, హరిప్రసాద్ ఉన్నారు.

హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ ఆధ్వర్యంలో..
నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వల్లూరి క్రాంతిని హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో యూత్ అధ్యక్షుడు రాహుల్, సభ్యులు అఖిల్, గణేష్, అరుణ్ ఉన్నారు.

త్రిషకు సన్మానం

మునిపల్లి(అందోల్): వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కుమార్తె త్రిషా దామోదరకు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు గురువారం ఆమె నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ బలోపేతానికి మరింత కృషి చేయాలని సూచించారు.



త్రిషను సన్మానిస్తున్న నాయకులు

ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ అవిష్కరణ

మునిపల్లి(అందోల్): 2024 సంవత్సరానికి సంబంధించి మునిపల్లి మోడల్ స్కూల్‌లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను గురువారం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో రమేశ్, విష్ణు, రమేశ్ నాయక్, సత్వీర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డి

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ

సంగారెడ్డి టౌన్: పట్టణంలోని సాయిబాబా మందిరంలో గురువారం అయ్యప్పస్వామి పడిపూజను గురుస్వామి శ్రీశైలంగౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో అయ్యప్పస్వాములు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

అమీన్‌పూర్‌లో సబ్ పోస్టాఫీస్ ప్రారంభం

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి పోస్టల్ డివిజన్ పరిధిలోని అమీన్‌పూర్ గ్రామంలో నూతనంగా సబ్ పోస్టాఫీస్‌ను ప్రారంభించినట్లు సంగారెడ్డి తపాలా మండలాధికారి మురళికుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అమీన్‌పూర్ పోస్టాఫీస్‌కు 502033 పిన్‌కోడ్‌ను కేటాయించినట్లు తెలిపారు. ప్రజలు 502033 పిన్‌కోడ్‌ను వినియోగించుకొని సత్వర బట్వాడ పొందడంతో పాటు పోస్టఆఫీస్ వారు అందించే సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

ఐటీఐలో అప్రెంటీస్ మేళా

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డిలోని ప్రభుత్వ ఐటీఐలో ఈ నెల 8వ తేదీన నేషనల్ అప్రెంటిస్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐటీఐలో ఉత్తీర్ణులైన విద్యార్థులు పూర్తి సర్టిఫికెట్ల జిరాక్స్‌లతో హాజరు కావాలని సూచించారు. ఆన్‌లైన్‌లో ప్రభుత్వ వెబ్‌సైట్ ink.httpr://www.Apprenticrhi pindagov.inలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

10వ తేదీ నుంచి హన్మంత్‌రావు పేటలో క్రికెట్ టోర్నీ

నారాయణఖేడ్: మండల పరిధిలోని హన్మంత్‌రావు పేట్ గ్రామంలో ఈ నెల 10వ తేదీ నుంచి జిల్లా స్థాయి వైఎఫ్‌సీసీ క్రికెట్ టోర్నీ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు హరిహరణ్, శాంతకుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టోర్నీలో ఓపెన్ టు ఆల్ క్రికెట్ జట్లు పాల్గొనవచ్చని, టోర్నీలో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్నవారు ఈ నెల 7వ తేదీ లోపు ఎంట్రీ ఫీజు చెల్లించాలని సూచించారు. వివరాలకు 9392664084, 9948573651 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.